క్లుప్తంగా

ఎమ్మెల్సీని కలిసిన ఎంపీడీఓ



ఎమ్మెల్సీ ఇజ్రాయిల్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎంపీడీఓ కృష్ణమోహన్

అల్లవరం: స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా సోమవారం బాధ్యతలు స్వీకరించిన కృష్ణమోహన్ ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్‌ను గోడిలోని ఆయన నివాసంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందించారు. నూతన ఎంపీడీఓకి ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ వెంకటేశ్వరరావు, మండల జేఈ సంపస్ పాల్గొన్నారు.

రేపు వలంటీర్లకు వందనం

అల్లవరం: సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు చేర్చుతున్న వలంటీర్లకు గుడ్డివానిచింత వద్ద సత్యకస్తూరి కన్వెన్షన్ హాల్లో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు వందనం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీఓ కృష్ణ మోహన్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ చేతుల మీదుగా వలంటీర్లకు సన్మానం చేస్తారని తెలిపారు.

ఎమ్మెల్యే పరామర్శ

ఐ.పోలవరం: జి.మూలపాలంలో ఇటీవల విద్యుత్ షాక్‌కు గురైన కొక్కిర్లపాటి సత్యనారాయణ రాజును బుధవారం స్థానిక ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ పరామర్శించారు. ప్రమాదం జరిగిన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మాతృవియోగంతో బాధపడుతున్న సత్తిబాబును పరామర్శించి సానుభూతిని తెలిపారు. ముమ్మిడివరం నగర పంచాయతీలో పితృ వియోగంతో బాధపడుతున్న దాసరి గౌతమ్‌ను కూడా పరామర్శించారు.

నేత్రదానం



నేత్రదానం చేసిన పాటి కృష్ణమూర్తి

తాళ్లరేవు: మరణానంతరం నేత్రదానం చేయడం ద్వారా మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపవచ్చని సామాజిక కార్యకర్త, లయన్స్‌క్లబ్ ప్రతినిధి ధూళిపూడి వెంకట రమణ అన్నారు. బుధవారం స్థానిక కేశవపురం గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యురాలు గంజా లక్ష్మి, పి.మల్లవరం పంచాయతీ పత్తిగొంది గ్రామానికి చెందిన పాటి కృష్ణమూర్తి మృతి చెందారు. ఈ నేపథ్యంలో లక్ష్మి భర్త సూరిబాబు, కృష్ణమూర్తి భార్య ఊర్మిళ, కుమారుడు మోహన్‌రావులకు నేత్రదానంపై అవగాహన కల్పించారు. తర్వాత లక్ష్మి, కృష్ణమూర్తి కార్నియాలను కాకినాడ బాదం బాలకృష్ణ ఐ బ్యాంకుకు అందజేశారు. ఇంతటి విషాదంలో కూడా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులను పలువురు అభినందించారు.

మాజీ ఎంపీటీసీ సభ్యురాలి మృతి

తాళ్లరేవు: మాజీ ఎంపీటీసీ సభ్యురాలు గంజా లక్ష్మి మంగళవారం రాత్రి తాళ్లరేవులో మృతి చెందారు. ఆమె గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆమె భౌతికకాయానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. లక్ష్మి ఆకస్మిక మృతికి ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు తదితరులు సంతాపాన్ని తెలియజేశారు. భార్యా వియోగంతో బాధపడుతున్న తాళ్లరేవు మాజీ ఎంపీటీసీ సభ్యుడు గంజా సూరిబాబును పలువురు పరామర్శించారు.

పెదవలసలలో 52 అక్రమ మోటార్లు తొలగింపు

తాళ్లరేవు: గాడిమొగ పంచాయతీ పెదవలసల గ్రామంలో బుధవారం 52 అక్రమ విద్యుత్ మోటార్లను తొలగించారు. అక్రమ మోటార్ల కారణంగా గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తడంతో గ్రామ ప్రజలు, పెద్దలు గ్రామ పంచాయతీకి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శి వీజేవీ రమణ తక్షణ చర్యలు చేపట్టారు. స్థానిక పెద్దలు, పోలీసులు, పంచాయతీ సిబ్బంది సహకారంతో అక్రమంగా ఏర్పాటు చేసిన మోటార్ల తొలగింపు ప్రక్రియను చేపట్టారు. తొలిరోజు 52 అక్రమ మోటార్లను తొలగించారు. ఈ ప్రక్రియ కొనసాగుతుందని పంచాయతీ కార్యదర్శి రమణ తెలిపారు.

శ్రీధర్‌కు సతీ వియోగం

అమలాపురం టౌన్: అమలాపురం చెన్న మల్లేశ్వర కళా పరిషత్ పూర్వపు ప్రతినిధి, సామాజిక సేవకుడు నల్లా శ్రీధర్ భార్య ఇంద్రాని(46) అనారోగ్యంతో బుధవారం ఉదయం మృతి చెందారు. ఆమె మృతిపై అమలాపురానికి చెందిన పలు పార్టీల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఆమె గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందినట్లు శ్రీధర్ కుటుంబీకులు తెలిపారు.

తెగిపడిన 11కేవీ విద్యుత్ వైర్లు

అల్లవరం: అల్లవరం సడక్ రోడ్డులో బుధవారం సాయంత్రం 11 కేవీ విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. తెగిన వైర్లు రోడ్డు పక్కనే ఉన్న చెత్తపై పడడంతో మంటలు చేలరేగాయి. వైర్లు తెగిపడిన సమయంలో రోడ్డుపై ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే ఇటీవల విద్యుత్ వైర్లు తెగిపడుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించిన ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి పినిపే విశ్వరూప్
- వాటర్ ట్యాంకు, సచివాలయ భవనం ప్రారంభం



సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన ఓహెచ్ఆర్ ట్యాంక్‌ని ప్రారంభించిన మంత్రి విశ్వరూప్

అల్లవరం: ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమంతో పాటుగా ప్రతి గ్రామాలను అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. సర్పంచ్ మల్లాడి మంగాయమ్మ అధ్యక్షతన ఓడలరేవులో సీఎస్ఆర్ నిధులతో రూ.41 లక్షలతో నిర్మించిన ఓహెచ్ఆర్ ట్యాంక్, ఉపాధి హామీ నిధులు రూ.25 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం భవనాన్ని మంత్రి విశ్వరూప్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయ వ్యవస్థతో ప్రతి గ్రామంలో సచివాలయం, ఆర్బీకే, వెల్‌నెస్ సెంటర్, పాల కేంద్రాలకు సంబంధించిన భవనాల నిర్మిస్తున్నారన్నారు. వీటిపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని తెలిపారు. సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన ఓహెచ్ఆర్ ట్యాంక్ నిర్మాణంతో తాగునీటి సమస్యలు తీరాయన్నారు. అనంతరం కుమారుడు శ్రీకాంత్‌తో కలసి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంత్రి నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిపై శ్రీకాంత్ లబ్ధిదారులతో మాట్లాడారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం ద్వారా పొందిన లబ్ధిని లబ్ధిదారులకు తెలిపారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్ని సీఎం జగన్ అమలు చేశారని, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ ఆయనే సీఎం కావాలని, వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ప్రజలందరూ ఆదరించాలని శ్రీకాంత్ కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొనుకు గౌతమి, వైస్ ఎంపీపీ వడ్డి గంగ, మండల పార్టీ అధ్యక్షుడుకొనుకు బాపూజీ, ఎస్సీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నాతి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ చొల్లంగి రాధాకృష్ణ, వైఎస్సార్ సీపీ నాయకులు మల్లాడి ఉమామహేశ్వరరావు, పెచ్చెట్టి బాబ్జి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

దిశ యాప్‌తో మహిళలకు రక్షణ



మురమళ్లలో ప్రయాణికులకు దిశ డౌన్‌లోడ్ చేయిస్తున్న ఎస్సై రాజేష్



మహిళలకు అవగాహన కల్పిస్తున్న డీఎస్పీలు అంబికా ప్రసాద్, మురళీ మోహన్ తదితరులు

కాట్రేనికోన: దిశ యాప్‌తో మహిళలకు పూర్తి భద్రత ఉంటుందని, దిశ మహిళల పాలిట రక్షణ కవచమని కాట్రేనికోన ఎస్సై టి.శ్రీనివాస్ అన్నారు. మహిళలు దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని, అత్యవసర పరిస్థితిల్లో దిశయాప్‌తో కాల్ చేస్తే రక్షణ సిబ్బంది క్షణాలలో మీ ముందు ఉంటుందన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాట్రేనికోన గేటు సెంటరులో పోలీసులు, మహిళా పోలీసులు రెండు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి దిశ యాప్‌ను ఇనిస్టాల్ చేశారు. ప్రయాణికులు, వ్యాపారులు, ప్రజలకు దిశ యాప్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు కొల్లు శ్రీను, మహిళా పోలీసులు ఉన్నారు.

ఐ.పోలవరం: దిశ యాప్‌ను ప్రతి ఒక్కరూ డౌన్‌లోడ్ చేసుకోవాలని స్థానిక ఎస్సై సీహెచ్ రాజేష్ అన్నారు. మండలంలో దిశ యాప్ రిజిస్ట్రేషన్ ప్రత్యేక డ్రైవ్‌ను బుధవారం ప్రారంభించారు. మురమళ్ల మార్కెట్ సెంటర్, హైస్కూల్ సెంటర్, పాతయింజరం పోలీస్ స్టేషన్, జి.వేమవరం సెంటర్లలో పోలీసులు నాలుగు బృందాలుగా ఏర్పడి మహిళలు, విద్యార్థినులు, యువకులు సుమారు 1,500 మందితో యాప్ రిజిస్ట్రేషన్ చేయించి అవగాహన కల్పించారు. ఎవరైనా ప్రమాద పరిస్థితుల్లో ఉన్నప్పుడు ఈయాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఎస్సై రాజేష్ పేర్కొన్నారు.

అమలాపురం రూరల్: దిశ యాప్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా అమలాపురంలోని పలు వ్యాపార సంస్థలు, ఆర్టీసీ బస్టాండ్, కిమ్స్ తదితర ప్రాంతాల్లో దిశ యాప్‌ను సెల్‌ఫోన్‌లో డౌన్‌లోడ్ చేయించారు. అమలాపురం డీఎస్పీ అంబికా ప్రసాద్, దిశ డీఎస్పీ మురళీమోహన్, టౌన్ సీఐ దుర్గా శేఖర్‌రెడ్డి పాల్గొని యువత, మహిళలకు అవగహన కల్పించారు. డీఎస్పీలు అంబికా ప్రసాద్, మురళి మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు దిశ నిర్దేశాల ప్రకారం రెండురోజులు పాటు కోనసీమ జిల్లాలో దిశయాప్‌పై జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సూచనాల ప్రకారం అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన కార్యాలయాల్లో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. పట్టణంలో గురువారం కూడా ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు.

విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీ



విద్యార్థులకు కిట్లు అందిస్తున్న సర్పంచ్ విజయలక్ష్మి

అమలాపురం రూరల్: బండారులంక గ్రామ పంచాయతీ పరిధిలోని పాథమిక పాఠశాలల్లో జగనన్న విద్యా కానుక కిట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ పెనుమాల సునీత, ఎంపీటీసీ గుత్తుల ఝాన్సీలక్ష్మీ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు కొండ పద్మ, స్కూల్ చైర్మన్ బొట్టు పండు, స్కూల్ హెచ్‌ఎంలు ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

అల్లవరం: బోడసకుర్రు మెయిన్ ఎంపీపీ పాఠశాలలోని విద్యార్థులకు సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి జగనన్న కిట్లను బుధవారం పంపిణీ చేశారు. హెచ్‌ఎం శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చింతం శ్రీనివాసరావు, అయిలా నాగేశ్వరరావు, రొక్కాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పైపులైన్ నిర్మాణ పనులకు భూమిపూజ



పటవల బీసీ పేటలో తాగునీటి పైపులైన్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎంపీపీ రాయుడు సునీత

తాళ్లరేవు: పటవల గ్రామ పంచాయతీలో తాగునీటి పైపులైన్ నిర్మాణ పనులకు ఎంపీపీ రాయుడు సునీత భూమిపూజ చేశారు. స్థానిక బీసీ పేటలో నూతనంగా నిర్మించిన ఓవర్‌హెడ్ ట్యాంకుకు అనుబంధంగా రూ.12 లక్షల మండల ప్రజా పరిషత్ నిధులతో ఇంటింటికీ తాగునీరు అందించేందుకు పైపులైన్ నిర్మాణం చేపట్టారు. ఎంపీపీ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో దీర్ఘకాలిక సమస్యలకు మోక్షం కలుగుతోందన్నారు. ప్రధానంగా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ రూ.36 లక్షలతో సీసీ రహదారి నిర్మించారన్నారు. స్థానిక బీసీ, ఎస్సీ పేటలలో రూ.16 లక్షలతో డ్రైనేజీల నిర్మాణం చేపట్టారన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పినపోతు చినకామేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి జేవీ రమణమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ తాడిచర్ల మారుతీరావు, గ్రామ కమిటీ కన్వీనర్ కాలా వెంకట రమణ, నాయకులు కొప్పిశెట్టి వెంకట్, కె.చంద్రశేఖర్, నరాల శ్రీను పాల్గొన్నారు.

సర్కారు బడుల్లో పిల్లల్ని చేర్పించండి



పదిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సత్కారం

యానాం: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు అన్ని రంగాల్లోను సత్తాచాటుతున్నారని, తమ పిల్లలను సర్కారు బడుల్లో చేర్పించాలని ప్రధానోపాధ్యాయురాలు కేఎస్ లక్ష్మీ అన్నారు. బుధవారం కనకాలపేట శ్రీకామిశెట్టి పరశురామ వరప్రసాదరావు నాయుడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రవేశ ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా 2022–23 విద్యా సంవత్సరంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన దంగేటి వంశీప్రియ, గొర్రెల లక్ష్మీప్రియాంక, మీసాల నవ్యశ్రీలను సత్కరించారు. యర్రా లక్ష్మణరావు కుమారుడు జగన్నాథరావు రూ.5 వేలు, కమిడి విజయకుమార్ రూ.వెయ్యి నగదును విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి కృషి చేయాలి



బాలికకు సైకిల్ అందిస్తున్న ఆర్ఏఓ మునిస్వామి, చిత్రంలో విద్యాశాఖాధికారి ప్రవీణ్

యానాం: విద్యాభివృద్ధే లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని రీజినల్ అడ్మినిస్ట్రేటర్ మునిస్వామి అన్నారు. బుధవారం స్థానిక రాజీవ్‌గాంధీ ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో విద్యార్థులకు ఉచిత సైకిల్స్‌ను, పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన విద్యాసంవత్సరం ప్రారంభమయ్యిందని ఆవిధంగా ఈ ఏడాది 6 నుంచి 9వ తరగతి, 11వ తరగతుల్లో సీబీఎస్ఈ సిలబస్‌ను అమలు చేస్తున్నందున మారిన విద్యాప్రణాళికకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. ప్రాంతీయ విద్యాశాఖాధికారి లక్ష్మణ్‌ప్రవీణ్ మాట్లాడుతూ ఇప్పటికే సీబీఎస్ఈ సిలబస్ పై ఉపాధ్యాయులకు ఓరియేంటేషన్ తరగతులు పూర్తయ్యాయని, ఇక వారు విద్యార్థులకు బోధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎమ్ నళిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వేసవిసెలవులు అనంతరం బుధవారం యానాంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు తిరిగి తెరుచుకోవడంతో విద్యార్థులతో కిటకిటలాడాయి.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ ముదునూరి సతీష్‌రాజు

ఐ.పోలవరం: ప్రభుత్వ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మోర్త రాణి మిరియం జ్యోతి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ అధ్యక్షతన బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ, వ్యవసాయం, విద్యుత్, ఆర్‌డబ్ల్యూఎస్ తదితర శాఖాధికారులు ప్రభుత్వం అందించే సబ్సిడీలు, వివిధ పథకాలు, అభివృద్ధిని వివరించారు. జెడ్పీటీసీ దునూరి సతీష్ రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాల ద్వారా ప్రజలకు మరింత చేరువై వలంటీర్ వ్యవస్థ ద్వారా సమస్యల పరిష్కరించామన్నారు. మండలంలో తాగునీటి సమస్య లేకుండా వాటర్ ట్యాంక్‌ల నిర్మించామని, ఎక్కడైనా తాగునీటి సమస్య ఉంటే ట్యాంకర్ల ద్వారా మంచినీరు సరఫరా చేస్తున్నామన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పథకాలు అమలు అవుతాయన్నారు. ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పీఏసీఎస్ అధ్యక్షులు, పాల్గొన్నారు.

గడప గడపకూ సంక్షేమ వెలుగులు

- ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్
- నగరంలోని 7 వార్డులో గడప గడపకూ మన ప్రభుత్వం



7వార్డులో ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే పొన్నాడ తదితరులు

ముమ్మిడివరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో అర్హుత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ అన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ 7వార్డు బందరుపాలెంలో బుధవారం నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్‌కుమార్, పలువురు నాయకులతో కలిసి గడపగడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ వారికి అందుతున్న సంక్షేమ లబ్ధిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పొన్నాడ మాట్లాడుతూ ప్రస్తుతం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థ ద్వారా పారదర్శకంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నారన్నారు. మధ్య వర్తులతో ప్రమేయం లేకండా ఒక్క బటన్ నొక్కి నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నారని తెలిపారు. గడపగడపకూ సంక్షేమ ఫలాలు చేరడంతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమ పాలనకోసం రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని ఆశీర్వాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శులు పెన్మత్స చిట్టిరాజు,పెయ్యల చిట్టిబాబు, కోలా బాబ్జీ, పార్టీ టౌన్ కన్వీనర్ బొంతు సత్యశ్రీనివాస్, కౌన్సిలర్ గంజా శ్రీనివాస్, టౌన్ సచివాలయ కన్వీనర్ రెడ్డి శివన్నారాయణ, నగర పంచాయతీ కమిషనర్ జి.లోవరాజు, కౌన్సిలర్లు, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామీణులకు మెరుగైన రవాణా సౌకర్యం

ముమ్మిడివరం: మారుమూల గ్రామీణ ప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగు పరిచేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని స్థానిక ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ పేర్కొన్నారు. ముమ్మిడివరం విష్ణాలయం సెంటర్ నుంచి తానేలంక, పల్లవారిపాలెం, క్రాప చింతలపూడి పాలెం, అయినవిల్లి మండలం కొండుకుదురు, శానిపిల్లంక, తొత్తరమూడి, ముక్తేశ్వరం మీదుగా రాజమండ్రి వరకూ నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సు బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింత చేరువవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి పెన్మత్స చిట్టిరాజు, కమిడి ప్రవీణ్‌కుమార్, కోలా గంగాభవాని, కాశి బాలముని కుమారి, రెడ్డి శివన్నారాయణ, బొంతు సత్య శ్రీనివాస్, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

గోదావరిలో దూకిన వ్యక్తిని కాపాడిన మత్స్యకారులు

ఐ పోలవరం: వృద్ధగౌతమీ నదీ వంతెన పై నుంచి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిని స్థానిక మత్స్యకారులు రక్షించారు. అంబాజీపేట మండలం గంగలకుర్రు గ్రామానికి చెందిన జయను శివరామసుబ్రహ్మణ్యం అనే వ్యక్తి బుధవారం ఆత్మహత్య చేసుకోవడానికి మురమళ్ల వంతెన పై నుంచి నదిలోకి దూకాడు. అక్కడే చేపలవేట చేసుకుంటున్న స్థానిక మత్స్యకారులు అతనిని రక్షించి ఒడ్డుకు చేర్చి మురమళ్ల రాజుగారి ఆసుపత్రికి తరలించారు.

మెడికల్ ప్రాక్టీషనర్లకు అవగాహన

అమలాపురం రూరల్: కోనసీమ ప్రాంతంలో ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్లకు బుధవారం వైద్య సేవలపై కిమ్స్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. మెడ్ యునైటెడ్ హాస్పిటల్ కోనసీమలోని మారు మూల ప్రాంతాల్లో ఏ విధంగా వైద్య సేవలు అందిస్తుందో ఆ హాస్పిటల్ యాజమాన్యం ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్లకు వివరించారు. ప్రజలందరూ సేవలను వినియోగించుకోవాలని హాస్పిటల్ ఎండీ రవి కిరణ్ వర్మ కోరారు. మెడ్ యునైటెడ్ హాస్పిటల్స్, కిమ్స్ హాస్పిటల్స్ అధినేత కేవీవీ సత్యనారాయణ రాజు అధ్యక్ష తన జరిగిన ఈ కార్యక్రమంలో అత్యవసర వైద్యసేవలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

నేడు రేపు విద్యుత్‌కు అంతరాయం

అమలాపురం రూరల్: 400 కేవీ టవర్ లైన్ నిర్మాణ పనులు జరగుతున్నందున ఆత్రేయపురం మండలంలో అన్ని గ్రామాలకు గురు, శుక్రవారాల్లో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకూ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏపీఈపీడీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మోకా రవికుమార్ తెలిపారు.

నిత్యావసరాలు అందజేత

అమలాపురం రూరల్: అగ్ని ప్రమాదంలో ఇళ్ల కోల్పోయిన జనుపల్లి గ్రామానికి చెందిన బాధితులకు రెడ్ క్రాస్ సంస్థ నిత్యావసర సరకులు అందజేసింది. రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులు, టార్పలిన్, స్టిల్ సా మాన్లు వంట సామగ్రి బుధవారం అందించారు.

అక్రమ మద్యం ధ్వంసం

ముమ్మిడివరం: స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ముమ్మిడివరం సర్కిల్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుకున్న అక్రమ మద్యాన్ని బుధవారం అధికారులు ధ్వంసం చేశారు. వివిధ కేసుల్లో నాలుగు నెలల నుంచి పట్టుకున్న నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం 72 కేసులకు గానూ రూ.2.80 లక్షల విలువ చేసే మద్యాన్ని ధ్వంసం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈబీ అడిషనల్ ఎస్పీ ఎస్.ఖాదర్ బాషా, ఏఈ ఎస్ఎం శ్రీనివాసరావు, సీఐ ఎన్ఎస్ వేణుమాధవ్, ఎస్సై సీహెచ్ రాజేష్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంసెట్, నీట్‌లో రాణించిన విద్యార్థులు

విద్యార్థి పేరు: జనిపిరెడ్డి శరవణ్ సాయి



ర్యాంక్‌లు 315 (అగ్రి అండ్ ఫార్మసీ (ఎంసెట్), నీట్ ఆలిండియా ర్యాంక్ 18,662

తల్లిదండ్రులు: జనిపిరెడ్డి సురేష్ (వెహికల్ ఫైనాన్స్ వ్యాపారి), సూర్యకుమారి (గృహిణి)

ఊరు: అమలాపురం పట్టణం, వెత్సావారి అగ్రహారం

లక్ష్యం: మంచి డాక్టర్‌గా రోగులకు వైద్యం అందించడం

విద్యార్థి పేరు: బొంతు ఐశ్వర్య



ర్యాంక్: 550 అగ్రి అండ్ ఫార్మసీ (ఎంసెట్), నీట్ ఆలిండియా ర్యాంక్ 50,393

తల్లిదండ్రులు: చంద్రశేఖరరావు, ఎస్ఎస్ఎన్ కాలేజీ లెక్చరర్, ముత్య మహాలక్ష్మి (ప్రైవేట్ స్కూలు టీచర్)

ఊరు: అమలాపురం పట్టణం, వనచర్లవారివీధి

లక్ష్యం: కార్డియాలజిస్ట్ డాక్టర్ కావడం

నీట్‌లో యానాం విద్యార్థుల ప్రతిభ

యానాం: మెడికల్ కోర్సుల ప్రవేశానికి నిర్వహించే నీట్ పరీక్షా ఫలితాల్లో యానాం విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ మేరకు స్థానిక రీజెన్సీ కళాశాల విద్యార్థులు జి.లావణ్య-491, ఎమ్.శారద-400, వెంకటేష్-394, అవినాష్-391, కదలి హాసిని-311, నాగలావణ్య-317, కోరుకొండ వినయ కుమారి-305, కొప్పనాతి వెంకట్-289, కె.సత్య-278, కె.హేమ-259, ప్రణీత-255, రోహితేశ్వరీ 190, పి.చందన-188, బి.భాగ్యరేఖ-151, లక్ష్మీ అఖిల-150 మార్కులు సాధించి అర్హత సాధించారని ప్రిన్సిపాల్ మార్తాండప్రసాద్ ప్రకటనలో పేర్కొన్నారు.

విశ్వ బ్రాహ్మణ యువత రక్తదానం



రక్తదానం చేసిన యువకులను అభినందిస్తున్న విశ్వ బ్రాహ్మణ నాయకులు

అమలాపురం టౌన్: స్థానిక బుద్ధాల నాగరత్నం మెమోరియల్ బ్లడ్ బ్యాంక్‌లో విశ్వ బ్రాహ్మణ యువతకు చెందిన 20 మంది యువకులు బుధవారం రక్తదానం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, టీఏన్టీయూసీ ఉపాధ్యక్షుడు కోనూరి చిదంబరాచారి, విశ్వ బ్రాహ్మణ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుపాటి వేణుగోపాల్, విశ్వ బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు చెబ్రోలు సంతోష్, బొల్లోజు మణి శ్రీకాంత్, నాగోజు సుబ్రహ్మణ్యం, పట్నాల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. చివరగా రక్త దానం చేసిన విశ్వ బ్రాహ్మన యువకులలను జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ అభినందించారు.

జాతీయ స్థాయి పోస్టర్ ఆవిష్కరణ

కాట్రేనికోన: చెయ్యేరు శ్రీనివాస ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ అటానమస్ కళాశాలలో మొదటి సంవత్సరం బిటెక్ విద్యార్థులకు చెందిన ఫ్రెస్‌మెన్ టెక్ ఫెస్ట్ జాతీయ స్థాయి పోస్టర్‌ను కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ వీఎస్ పరమేశ్వరరావు ఆవిష్కరించారు. జాతీయ స్థాయి సాంకేతిక ఉత్సవం ఫ్రెస్‌మెన్ టెక్ ఫెస్ట్ మొదటి సంవత్సరం బిటెక్ విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ద్రోహద పడుతుందన్నారు. ఫ్రెస్‌మెన్ టెక్ ఫెస్ట్ ఉత్సవాలు ఈ నెల 17వ తేదీ నుంచి కళాశాలలో నిర్వహిస్తామన్నారు. ఇంజినీరింగ్‌లో ప్రధానాంశాలైన గణితం, భౌతిక, రసాయన శాస్త్రాలలోని వివిధ అంశాలపై పీపీటీ, ప్రెజెంటేషన్ తదితర అంశాలను సబ్‌మెట్ చేసి నమోదు చేసుకోవాలన్నారు. కళాశాల కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ డీవీఎస్ఎస్ వర్మ, పాలక వర్గ సభ్యులు రమేష్ రాజు, సందీప్, అధ్యాపకులు తదితరులు ఉన్నారు.

పోస్టు ఆఫీస్‌కు తరలిన రైల్వే రిజర్వేషన్ కౌంటర్

అమలాపురం టౌన్: అమలాపురం సర్క్యులర్ బజార్‌లో 22 ఏళ్లుగా ఉంటున్న రైల్వే రిజర్వేషన్ కౌంటర్ స్థానిక హెడ్ పోస్టాఫీస్‌కు బుధవారం తరలివెళ్లింది. రైల్వే శాఖ ఆధీనంతో ఇంత కాలం నడుస్తున్న ఈ కౌంటర్ ఇక నుంచి పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో కొనసాగనుంది. కోనసీమకు రైలు మార్గం లేని, ప్రస్తుతం రైల్వే లైన్ అందుబాటులోకి వచ్చే వరకూ ఈ కౌంటర్‌ను రైల్వే శాఖ కొనసాగించాలని అన్ని పార్టీల నాయకులు, రైల్వే సాధన సమితులు కోరినప్పటికీ ఎట్టకేలకు కౌంటర్ ఎత్తివేయడంతోపాటు అది పోస్టు ఆఫీసుకు తరలివెళ్లింది. టీడీపీ, జనసేన, కాంగ్రెస్ పార్టీల నాయకులు ఉమ్మడిగా ఎత్తివేసిన రైల్వే కౌంటర్ వద్ద బుధవారం ధర్నా చేశారు. ఇదిలా ఉండగా మున్సిపాలిటీకి చెందిన షాపింగ్ కాంప్లెక్స్ (సర్క్యులర్ బజార్)లో మూడు దుకాణాల్లో అద్దె ప్రాతిపదికన రైల్వే శాఖ రిజర్వేషన్ కౌంటర్‌ను నిర్వహిస్తోంది. రైల్వే శాఖ తమ పరిపాలనాపరమైన సౌలభ్యం కోసమే ఆ కౌంటర్‌ను ఎత్తివేసి పోస్టు ఆఫీస్‌కు తరలించారని మున్సిపల్ కమిషనర్ ఒమ్మి అయ్యప్పనాయుడు బుధవారం ఓ ప్రకటనలో వివరణ ఇచ్చారు. మున్సిపాలిటీ రైల్వే శాఖ అద్దెకు ఉంటున్న షాపులను మూసి వేస్తున్న కారణంగా వారు కౌంటర్‌ను ఎత్తివేశారన్న వదంతులను ప్రజలు నమ్మవద్దని కమిషనర్ నాయుడు వివరణ ఇచ్చారు.

పేద విద్యార్థుల విజయానికి కృషి



కానిస్టేబుల్ పలివెల శ్రీను

యానాం: ఒక పక్క కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ మరో పక్క పుదుచ్చేరి కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ పరీక్షకు వెళ్లే అభ్యర్థులు ఉచితంగా శిక్షణ ఇచ్చి వారి ఎంపికకు తన వంతు సహాయ పడిన యానాం స్టేషన్ కానిస్టేబుల్ పలివెల శ్రీనివాస్‌ను బుధవారం పలువురు ప్రశంసలతో ముంచెత్తారు. ఇటీవల పుదుచ్చేరి కానిస్టేబుల్ ఎంపిక ఫలితాల్లో ఆరుగురు ఎంపిక కాగా అందులో ముగ్గురు పాలిమారి సుప్రజ(69.75 మార్కులు), ఓలేటి రాజేశ్వరీ(81.50మార్కులు), అంగాడి దేవి(79.50మార్కులు) సాధించారు. వీరంతా కానిస్టేబుల్ పలివెల శ్రీను వద్ద ఉచితంగా కోచింగ్ తీసుకున్నవారే. స్థానిక రమాభాయినగర్‌లో పలివెల శ్రీను తన ఇంటి వద్ద పేద విద్యార్థులకు పుదుచ్చేరి కానిస్టేబుల్ రాత పరీక్ష కోసం తర్ఫీదునిచ్చారు. శ్రీనును ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, మెట్టకూరు గ్రామస్తులు అభినందించారు.